విశాలాంధ్ర



ప్రకాశం
బాపట్ల

బుధవారం 13 మార్చి 2024 8 పేజీలు

హోరా హోరీ ప్రచారం

- ఒంటరిగానే వైసీపీ
- టీడీపీ-జనసేన-బీజేపీ దోస్తీ
- ఓటర్లను మభ్యపెడుతున్న అభ్యర్థులు
- వైసీపీకి చెందిన వారు చీరెలు, ఫ్యాంట్ షర్టులు పంపిణీ
- విందు భోజనాలతో పాటు మద్యం పంపిణీ చేస్తున్న ఇరు పార్టీల అభ్యర్థులు
- నోటిఫికేషన్ రాకముందే వేడెక్కిన ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారం అధికార ప్రతిపక్ష పార్టీలు హోరా హోరీగా నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ఒంగోలు మినహా వైసీపీ తరపున పోటీ చేసే అభ్యర్థులను ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజక వర్గాలు మినహాయిస్తే మిగిలిన నియోజకవర్గాల నుంచి పోటీచేసే అభ్యర్థుల జాబితాను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మరో మూడు రోజుల్లో ఇరు పార్టీలు మిగిలిన నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. అంతేకాకుండా ఈ నెల 15వ తేదీలోపు సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. దీంతో జిల్లాలో హోరా హోరీగా ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో పాటు ఒకరిపై ఒకరు విమర్శల దాడి చేసుకుంటున్నారు. అంతటితో ఆగకుండా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సామ దాన దండోపాయాలు ఉపయోగిస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకం అవుతూ విందులు ఏర్పాటు చేస్తూ మందు బాబులకు మందును ఎర వేస్తూ మహిళలకు చీరెలు, స్వీట్లు ఇతరత్రా వాటిని పంపిణీ చేస్తూ ఎవరికివారే గెలుపే లక్ష్యంగా కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నియోజకవర్గంలో వైసీపీ తరపున పోటీ చేయనున్న బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలులో మంజూరై 20840 పట్టాల పంపిణీని ఎన్నికల ప్రచార అస్త్రంగా మలుచుకున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో పట్టాల పంపిణీ పేరుతో సభలు ఏర్పాటు చేసి ఆ సభల్లో తన ఎన్నికల ప్రచారాన్ని ఉపయోగించుకుంటూ పట్టాల పంపిణీతో పాటు చీర, ఫ్యాంట్, షర్టులు ఎన్నికల తాయిలాలుగా పంపిణీ చేస్తున్నారు. ఒంగోలులో 20 వేల మందికి పట్టాలు ఇచ్చిన ఘనత తనదేనంటూ తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి పట్టాలు సాధించానంటూ ప్రచారానికి తెర లేపారు. ఆయనతో పాటు ఆయన సతీమణి శచిదేవి కుమారుడు ప్రణీత్‌రెడ్డితో కలిసి ఉదయం, సాయంత్రం డివిజన్‌లో సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అదే విధంగా టీడీపీ తరపున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల మిగతా 2లో ...

రైల్వే డబ్లిగ్ ట్రాక్‌కు ప్రారంభోత్సవం..

- అహమ్మదాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- అలరించిన చిన్నారుల నాట్యప్రదర్శన

విశాలాంధ్ర-గిద్దలూరు : ఇటీవల కాలంలో రాష్ట్ర రైల్వేల ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందని సరి కొత్త రైల్వే లైన్ల రూపుదిద్దుకున్నాయని ఇప్పటికే సింగిల్ రైల్వేల స్థానంలో రెండు మూడు లైన్లను ఏర్పాటు చేయటం జరిగిందని రైళ్లలో స్టేషన్లలో సౌకర్యాల కల్పనద్వారా మునుపెన్నడూ లేనివిధంగా మహనీయమైన అభివృద్ధి చోటుచేసుకుందని భారత ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. మంగళవారం మోదీ ప్రభుత్వం యొక్క గ్యారెంటీ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా రూ.85 వేల కోట్లపై విలువగలిగిన రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం 'శంకుస్థాపన కార్యక్రమాలను అహమ్మదాబాద్ నుండి వర్చువల్‌గా ఆయన మంగళవారం నిర్వహించారు. ఇందులో గిద్దలూరు రైల్వే డబ్లింగ్ (రెండవ నూతన ట్రాక్‌ను) వన్ స్టేషన్ వన్ ప్రొడక్టును మరి కొన్ని అభివృద్ధి పనులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా మోదీజీ మాట్లాడుతూ 2024-2025 వరకు రైల్వే బడ్జెట్ను1-105 కోట్ల నుండి రూ. 9 -138 కోట్లకు 8 రేట్లు పెంచడం ద్వారా అన్ని సౌకర్యాలు పెంచుకోగలుగుతున్నామని, ఇది మోదీ మిగతా 2లో ...

నోడల్ అధికారులందరూ ఎన్నికలకు సంసిద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యే నాటికి నోడల్ అధికారులందరూ తమ తమ విభాగాల విధులను ప్రణాళికాబద్ధంగా రచించుకుని సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ భాష సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికలు సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో 16 విభాగాలు తమ తమ భాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చి ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు తోడ్పడాలన్నారు. ఎన్నికల్లో ప్రతి విభాగం ముఖ్యమైనదేనని ఎవరి విధులు వారు భాధ్యతతో నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం పనికిరాదని, అటువంటి వారు తగిన మూల్యం చెల్లించు కోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు రెండు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి షెడ్యూల్ తయారీకి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సి.హెచ్ సత్తిబాబు, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

విలువలకు దూరంగా టీడీపీ, బీజేపీ పొత్తు

- పొత్తులపై ఎంపీ మోపిదేవి ఫైర్
- విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని చురకలు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో విలువలతో కూడిన రాజకీయాలు రాను రాను కనుమరుగవుతున్నాయని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు విచారం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బిజెపి కలయికను అపవిత్రమైనదిగా అభివర్ణించారు. మండలంలోని రాజు కాల్వ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మోపిదేవి ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు బిజెపి టీడీపీ పొత్తులపై ఫైరయ్యారు. నిన్న మొన్నటి వరకు నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అని తిట్టుకున్న టీడీపీ, బిజెపి పార్టీలు నేడు కలిసి కాపురం చేయటం అపవిత్రకరమన్నారు. 2014 ఎన్నికల్లో ఇద్దరు కలిసి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రత్యేక హోదా చంద్రబాబు నాయుడు చేతిలో పెడతామని చెప్పిన బిజెపి పెద్దలు ప్రత్యేక హోదా ఇవ్వటములో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఆనాడు ఆ మాట, మధ్యలో విడాకులు తీసుకొని ప్రస్తుతం కలిసి కాపురం చేయటం విచారకరమన్నారు. రాజకీయాలలో ప్రజలు స్వాగతించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి కానీ

ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం సిగ్గుచేటు అన్నారు.రాజకీయాలలో ఉన్నవారు విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని చురక అంటించారు. ప్రస్తుత రాజకీయాలలో పవన్ కళ్యాణ్ తన స్థాయిని రోజురోజుకు దిగదా దిగజార్చు కుంటున్నారన్నారు. ఆ సామాజికవర్గ ప్రజల ఆశలపై నీళ్లు చల్లే విధంగా పవన్ కళ్యాణ్,చంద్రబాబును ముఖ్యమంత్రి చెయ్యాలనటం హాస్యాస్పదం అన్నారు.పవన్ కళ్యాణ్ సామాజిక విలువలను తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.మొదట 40 సీట్లు అడిగిన పవన్ కళ్యాణ్ తర్వాత 24 సీట్లకు పరిమితం అయ్యారని,నేడు 21 సీట్లు తీసుకోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు.రాష్ట్రంలో సిద్ధం సభలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు.2024లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అందుకు నిదర్శనం సిద్ధం సభల విజయవంతం అన్నారు.రాష్ట్రంలో ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి శరణ్యం అనే రీతిలో సిద్ధం సభలో విజయ వంతమయ్యాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో ఎక్కడ సరైన అవకాశాలు లభించవనే ఆలోచనతో ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ,జనసేన బిజెపి పొత్తులు పెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. తెలుగుదేశం బిజెపి పొత్తులను ప్రజలు అసహ్యించు కుంటున్నారని తెలిపారు.రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన తెనాలికి చెందిన గీతాంజలి అనే మహిళ తన ఆనందాన్ని సోషల్ మీడియాలో పంచుకోవడంతో టీడీపీ,జనసేన శ్రేణులు రెచ్చిపోయి ఆమెను ట్రోల్స్ చేయటంతో ఆత్మహత్యకు పాల్పడిందని ఇది సభ్య సమాజం తలదించుకునే చర్య అన్నారు.ఈ విధంగా ప్రతిపక్షాలు ప్రవర్తించడం విచారకరం అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ మిగతా 2లో ...

ఒంగోలులో వైసీపీకి భారీ షాక్

నల్లమల్లి బాలు వైసీపీకి రాజీనామా

విశాలాంధ్ర- ఒంగోలు : వైసీపీ నగర మాజీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు నల్లమల్లి బాలు వైసీపీకి రాజీనామా చేసి బుధవారం ఉదయం మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకోబోతున్నారు. తన కూతురు పేరుపై మహా ఫౌండేషన్ స్థాపించి.. అనేక సేవా కార్యక్రమాలు చేసి...ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన అధ్యక్షుడిగా, లైన్స్ క్లబ్ రోటరీ నగర అధ్యక్షుడిగా పనిచేశారు. వైసీపీలో ఉంటుండగా అనేక సేవా కార్యక్రమాలు, కరోనా విలయ తాండవం చేస్తున్న నేపథ్యంలో అనేక వేల మందికి మంగమ్మ కాలేజ్ బైపాస్ జంక్షన్‌లో భోజన ఏర్పాట్లు చేసి జిల్లాలో అత్యున్నత పేరున్న నేతగా ఎదిగారు. మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులకు గత ఎన్నికల్లో అన్నీ తానై వైశ్య సామాజిక వర్గంలో అనేక వేల ఓట్ల వైసీపీకి పడటానికి కీలకంగా వ్యవహరించిన నల్లమల్లి బాలు వైసీపీ హయాంలో ఒంగోలు ఏమి అభివృద్ధి చెందకపోవడంతో మనస్థాపానికి గురై. గత ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్థానిక శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి పనులు ఒంగోలులో జరిగాయని చుట్టుపక్కల నలుదిక్కుల రోడ్లు పోతురాజు కాలవపైన పెద్దపెద్ద రోడ్లు, కొత్త పట్నానికి డబల్ వే రోడ్లు, వెంగ ముక్క పాలెం రోడ్డు, కర్నూల్ రోడ్డు విస్తరణ,ఒంగోలులో డివైడర్లు కానీ, పార్కులు అభివృద్ధి కానీ అన్ని జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగినాయి కాబట్టి, మళ్లీ జనార్ధన్ గారిని గెలిపించడానికి నేను ఈ పార్టీలో చేరుతున్నానని నల్లమల్లి బాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

రైల్వే డబ్లింగ్ ట్రాక్‌కు ప్రారంభోత్సవం..

(మొదటిపేజీ తరువాయి)

గ్యారెంటీ అన్నారు. వ్యాపారవేత్తలు గదులతో పాటు స్టేషన్ భవనాల నిర్మాణం ఆధునీకరణ సరైన రాకపోకలకు మార్గాలనిర్మాణం సరుకుల రవాణాను మెరుగు పరుచుకోవడానికి ఎంతో కృషి జరిగిందన్నారు.ఒక్కో జాన్ ఔషధీ కేంద్రాల ఏర్పాటు రైల్ రెస్టారెంట్లు తదితరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతే కాకుండా వందేభారత్ రైళ్లను ప్రజల సౌకర్యం కోసం నడుపుతున్నామన్నారు. రైల్వే కార్యకలాపాల్లో సమర్థతను పెంచామని రైళ్ల సగటు వేగాన్ని మెరుగు పర్చి రద్దీ మార్గాలలో రద్దీని తగ్గించడం జరిగిందన్నారు.ఇవే మోదీ గ్యారంటీ లని పేర్కొన్నారు. ఏకార్యక్రమం సందర్భంగా బాలికల భరత నాట్యం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమానికి సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ షకీలా యాంకర్‌గా వ్యవహరించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేశారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమీషనర్ శ్రీనివాసులు, డీఆ ఎన్ వెస్ట్ గుంటూరు గౌతమ్, బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ కుమార్, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సురేష్,ఐ ఓ డబ్ల్యు వెంకటయ్య, కేసీఎస్ శేఖర్, స్టేషన్ మేనేజర్ షేక్ నాయబ్ రసూల్,ఆర్పీఎఫ్ పిచ్చయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

విలువలకు దూరంగా టీడీపీ, బీజేపీ పొత్తు

(మొదటిపేజీ తరువాయి)

పథకాలు అందాయని తెలిపారు.గీతాంజలి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారని చెప్పారు అనంతరం రేపల్లె రూరల్ మండలంలో ఐదు కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.వీటిలో తాగునీటికి జల్జీవన్ మిషన్ పథకం క్రింద రెండు కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు.సిసి రోడ్లు ఆరోగ్య కేంద్రాలు ఆర్‌బికేలు నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు,ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్, పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, రూరల్ రూరల్ అధ్యక్షులు గాదె వెంకయ్య బాబు వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి

- నగదుతో పట్టుబడ్డ కార్యదర్శి
- రేపు నెల్లూరు కోర్టులో హాజరు
- డీఎస్పీ శ్రీనివాసరావు వెల్లడి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఏసీబీ అధికారుల దాడులు జరుగుతున్నా, అధికారులు ఉద్యోగులు లంచాలు తీసుకోవడం ఆనవాయితీగా మారింది. పంచాయతీ కార్యదర్శి 10 వేల రూపాయలు లంచం తీసుకొంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సంఘటన మండల కేంద్రమైన పుల్లలచెరువు ఎంపిడివో కార్యాలయంలో మంగళ వారం జరిగింది. ఏసీబీ డీఎస్పీ బి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు పుల్లలచెరువు గ్రామానికి చెందిన రామావత్ ధర్మానాయక్ గతంలో గ్రామంలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వాటికోసం ప్రభుత్వం రెండు లక్షల రూపాయలను విడుదల చేయగా లక్షా యాభై వేల రూపాయలు ఇవ్వాడని, కానీ ఇంకా 50 వేల రూపాయాయలు రావాల్సి ఉండగా, ఆ బిల్లు చేసినందుకు పుల్లలచెరువు సచివాలయం-1 పంచాయతీ కార్యదర్శి ఎం.బాలునాయక్ 20వేల రూపాయలు లంచం అడిగాడని ధర్మానాయక్ కుమారుల హరినాయక్, శివాజీ నాయక్‌లు ఏసిబి అధికారులను ఆశ్రయించారు. మంగళవారం హరి, శివాజీ నాయక్‌లు పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి ఎక్కడున్నావని అడగ్గా ఎంపిడివో కార్యాల యంలో ఉన్నానని చెప్పాడని, వారు వెళ్లి ఒప్పం దం ప్రకారం ఇస్తామన్న 10 వేల రూపాయల లంచంను వారు పంచాయతీ కార్యదర్శికి ఇస్తుండగా వలపన్ని పట్టుకొని నగదు స్వాధీనం చేసుకొని, బాలునాయక్‌ను అరెస్ట్ చేసి, 13వతేదీ న నెల్లూరు కోర్టులో హాజరు పరచనున్నట్లు డిఎస్పీ శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు.

శాంతిభద్రతలు, నేర నియంత్రణలో సహకారం అభినందనీయం

- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
- బదిలీ అయిన అధికారులకు సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లాలో శాంతిభద్రతలు నేర నియంత్రణలో మంచి సహకారం అందించారని ఎస్పీ వకుల్‌జిందాల్ అభినందించారు. ఇటీవల జరిగిన బదిలీలలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్ విశాఖపట్నం క్రైమ్ ఏసిపిగా, బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు మైదుకూరు డిఎస్పీగా,చీరాల డిఎస్పీ ఎస్.ప్రసాద్ రావు ఇంటలిజెన్సీ విభాగానికి,బాపట్ల ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ ప్రకాశం సోషల్ మీడియా విభాగానికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వీడ్కోలు అభినందన సభ నిర్వహించి ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అడిషనల్ ఎస్పీ మహేష్ జిల్లాకు ఎస్.ఇ.బి విభాగం,అడ్మిన్ విభాగాలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు.ప్రతి అంశంపై చాలా స్పష్టమైన అవగాహన ఉండేదన్నారు. ఆదేశాలను తూచాతప్పకుండా అమలు పరచడం ద్వారా క్లిష్ట సమస్యలను కూడా సునాయాసంగా పరిష్కరించ గలిగామన్నారు. అంకితభావంతో, నిబద్ధతతో, కార్యసిద్ధితో విధులు నిర్వహిస్తూ తనకు కుడిభుజంలా ఉండేవారన్నారు.వారి సహకారంతోనే జిల్లాలో నాటుసారాను పూర్తిస్థాయిలో కట్టడి చెయ్యగలి గామన్నారు. బాపట్ల డిఎస్పీగా విధులు నిర్వహించి బదిలీపై మైదుకూరు వెళ్ళిన వెంకటేశు లు ఎంతో అంకిత భావంతో, మెళకువతో విధులు నిర్వహించేవారన్నారు. రాత్రి పూత స్వయముగా గస్తీ తిరుగుతూ షాప్‌లు,హోటల్‌లు మూయించేవారని, తరచు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను సందర్శించి పనితీరును పరిశీలించేవారన్నారు.ఎస్.బి విభాగంలో విధులు నిర్వహించిన సూర్యనారాయణ ఎంతో కచ్చితత్వంతో సమర్థవంతంగా విధులు నిర్వహించేవారని, జిల్లా ఏర్పడిన కొత్తలో సంచలనం రేపిన రేపల్లెలో జరిగిన మహిళా అత్యాచార కేసును సమర్థవంతంగా ఛేదించి గంటల వ్యవధిలోనే ముద్దాయిలను అరెస్ట్ చెయ్యడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆ కేసులో సంవత్సరం వ్యవధిలోనే ముద్దాయిలకు 20 సంవత్సరల జైలు శిక్ష పడిందన్నారు.జిల్లాలో విశేష సేవలు అందించి బదిలీపై వెళ్ళిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి బదిలీపై వెళు తున్న చోటకూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు అభినందన సభలో ప్రస్తుత అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేస్వర్ ఎస్.ఇ.బి ఎసి సిహెచ్ మహేష్, చీరాల డిఎస్పీ ఎస్.ప్రసాద్‌రావు, రేపల్లె డిఎస్పి టి.మురలీకృష్ణ, బాపట్ల డిఎస్పి సిహెచ్.మురళీకృష్ణ కృష్ణ, డీఎస్పీ క్రైమ్ సిహెచ్ శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పి విద్యశ్రీ, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు ఉన్నారు.

హోరా హోరీ ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

జనార్ధన్ కూడా తాను ఏమీ తక్కువ తినలేదంటూ ఆయన కుటుంబ సభ్యులు ఆయన వేరువేరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. 2014, 2019 తాను చేసిన అభివృద్ధి పై కరపత్రాలు ప్రింట్ చేసి పంపిణీ చేస్తూ నేను చేసిన అభివృద్ధి ఇది గడిచిన ఐదేళ్లలో వైసీపీ ఎమ్మెల్యే ఏం చేశారంటూ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకు పోతున్నారు. మరోపక్క వైసీపీ నేతలు కొండపి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ తాను మంత్రి అన్న సంగతి కూడా మరిచిపోయి వచ్చే ఎన్నికల్లో కొండేపి నుంచి గెలుపొందేందుకు ఆ నియోజకవర్గంలో తిష్ట వేశారు. మండలానికి ఒక పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి గడపగడపకు సురేష్ అన్న అంటూ ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ఇలా దర్శి, యర్రగొండపాలెం, కనిగిరి, సంతనూతలపాడు నియోజక వర్గాల్లో వైసీపీ టీడీపీ అభ్యర్థులు ఖరారు కావడంతో ఆ నియోజకవర్గాల్లో హోరా హోరీగా ప్రచారం జరుగు తుంది. ఇక మార్కాపురం, దర్శి, గిద్దలూరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో కొంత వెనుకబడ్డారు. వైసీపీకి చెందిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కుందూరు నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు.

ఒక స్టేషన్..ఒక ఉత్పత్తి స్టాల్‌ను ప్రారంభించిన ఎంపీ మోపిదేవి

విశాలాంధ్ర - రేపల్లె : రైల్వే వ్యవస్థను ప్రక్షాళన చేసే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అనేక అభివృద్ధి పనులను స్వాగతిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు తెలిపారు. మంగళవారం రేపల్లె రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన ఒక స్టేషన్, ఒక ఉత్పత్తి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మోపిదేవి మాట్లాడుతూ దేశ రైల్వేలైన్ ఆధునిక టెక్నాలజీతో అనుసంధానం చేస్తూ ప్రయాణికులకు వేగవంతమైన రైలు సర్వీసులను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందన్నారు. ఈ ప్రాంతంలో లభించే ఉత్పత్తులు, మహిళలు తయారుచేసే వివిధ వస్తువులు ఖాదీ ఉత్పత్తులను రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో పెట్టి విక్రయించడం ద్వారా ఈ ప్రాంత మహిళల ఆదాయాన్ని పెంచవచ్చని తెలిపారు.రేపల్లె రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు నిమిత్తం 25 కోట్ల రూపాయల నిధులతో వివిధ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం తెనాలి రేపల్లె మధ్య సింగిల్ లైన్ ఉందని దానిని డబల్ లైన్ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరమని చెప్పారు. గతంలో మచిలీపట్నం,రేపల్లె, నిజాంపట్నం,బాపట్ల నూతన రైల్వే లైను నిర్మాణం కొరకు సర్వేలు చేయటం కూడా జరిగిందని వివరించారు.నూతన రైల్వే లైట్ కొరకు మరోసారి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించినట్లు చెప్పారు.ఈ ప్రాంతం నుంచి తిరుపతి లాంటి మరికొన్ని ప్రాంతాలకు నూతన సర్వీసులను ఏర్పాటు చేసినట్లయితే ఎగుమతులు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు.ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు చెయ్యటం ఈ ప్రాంత రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి స్టాల్స్‌ను ప్రారంభించారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు: వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఘనంగా జరిగింది. ఇన్‌చార్జి యడం బాలాజీ బొమ్మల సెంటర్‌లోని వైఎస్సా ర్ విగ్రహానికి పూలతో నివాళులర్పించారు. పార్టీ కార్యాల యంలో జెండాను ఆవిష్కరించి కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విశాలాంధ్ర-కొమరోలు: గ్రామ సచివాలయంలో వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని జడ్పిటిసి సారె వెంకట నాయుడు,

కొమరోలు వైకాపా సీనియర్ నాయకుడు నాదెళ్ల వెంగయ్య చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మౌలాలి, ఎంపిటిసి సుభాని, తిరుపతి రాజు, గృహసారథుల కన్వీనర్ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అలెగ్జాండర్, మండల కో ఆప్షన్ సభ్యులు సలీం బాషా, సర్పంచ్ దండు శశికళ, ఉప సర్పంచ్ దర్శి రమణయ్య, వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూర్ బాషా సంఘం అధ్యక్షునిగా పీరయ్య

విశాలాంధ్ర-కొమరోలు: మండల నూర్ భాషా, బీసీ, ముస్లిం సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా అంబవరం పీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా జిల్లా అధ్యక్షులు మీరావలి ఒక ప్రకటనలో తెలిపారు. జాయింట్ సెక్రటరీగా భీమునిపాటి పీరయ్యను, కోశాధికారిగా మందగంటి చెంచయ్యను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. వీరు మండలంలో నూర్ భాష, బీసీ, ముస్లిం సంక్షేమానికి కృషి చేయాలన్నారు.

తూనికల కొలతలు అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-కురిచేడు: గ్రామంలో వాణిజ్య షాపులను మార్కాపురం తూనికల కొలతలు ఇన్స్పెక్టర్ షేక్ రియాజ్ అహ్మద్ అలాగే పొదిలి తూనికల కొలతలు ఇన్స్పెక్టర్ షేక్ మోహి షిన్ ఏకకాలంలో వాణిజ్య దుకాణాలపై తనిఖీలు చేశారు. అందులో భాగంగా పెయింట్ షాప్, ఎలక్ట్రికల్ షాపును తనిఖీ చేసి విక్రయిస్తున్న వాటిపై కంపెనీకి సంబంధించి వివరాలు లేనందున ఒక్కొక్క షాపుకి రూ.7వేలు అపరాధ రుసుము విధించినట్లు వారు తెలిపారు. ఇంకొక సిమెంట్ కొట్టును తనిఖీ చేయగా తనిఖీలలో కరెక్ట్‌గా ఉన్నట్లు తెలిపారు. వీరు రాక గమనించిన కొందరు వ్యాపారస్తులు షాపులకు తాళాలు వేసి వెళ్లినట్లు తెలిపారు.

పథకాల ద్వారా పేదల శక్తి పెంచిన జగన్: చైర్మన్

విశాలాంధ్ర - చీరాల: పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి నవరత్నాల ద్వారా పేదల కొనుగోలు శక్తి పెంచిన నాయకులు జగన్మోహన్ రెడ్డి అని మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారం చేపట్టి పేద ప్రజల కష్టాలను తీర్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని ప్రజల ఇంటి వద్దకు తెచ్చిన ఘనత వైసీపీదని, పార్టీలకతీతంగా ప్రజలందరికీ సంక్షేమం అందించిన ప్రభుత్వం వైసీపీ అన్నారు. చీరాల అభివృద్ధిలో కరణం వెంకటేష్ పాత్ర చెరగనిదని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. చీరాలను ప్రశాంతంగా ఉంచడంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి ఎంతో కృషి చేశారని, చీరాలలో కరణం వెంకటేష్‌ను వైసీపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించి శాసన సభకు పంపిద్దామన్నారు. సువర్ణ పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చీరాల వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌ను గెలిపించి వైసీపీ జెండా రెపరెపలాడిద్దామన్నారు. అనంతరం గవర్నమెంట్ హాస్పటల్‌లో పేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, వేటపాలెం మండలం అర్బికే చైర్మన్ పలపోల్లు శ్రీనివాసరావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, పల్లపోలు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అందే కృష్ణ, యువత అధ్యక్షులు ఆవుల అశోక్, జనరల్ సెక్రటరీ చిలుకోటి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీ, కో-ఆప్షన్ సభ్యులు, పట్టణ జేసీ ఎస్ ఇంచార్జీ కోలా శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో పేదలందరికీ లబ్ధి



విశాలాంధ్ర-పామూరు: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవే శపెట్టిన మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలందరికీ లబ్ధి చేకూరుతుందని, మహిళా శక్తికి స్వాలంబన చేకూరుతుందని పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పంచిటి హరీష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 280 బూత్ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగలేదన్నారు. బూటకం సంక్షేమ పథకాలతో రాష్ట్రం అధోగతి పాలయ్యిందన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో కనిగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమిటి అని ప్రశ్నించారు. అవినీతి అరా చక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి 2024 ఎన్ని కల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. కనిగిరి అభివృద్ధి ప్రదాత, టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలి పించాలని ఇంటింటా సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి హరిబాబు, నరసింగు సాంబయ్య, బత్తుల సత్యం, మెంటా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ఊరూరా జనవిజ్ఞానం

విశాలాంధ్ర - వేటపాలెం: ప్రజాస్వామ్య చైతన్యం, ఎన్నికల విజ్ఞానం పై విస్తృతంగా ప్రజలు చర్చించాలని ఊరూరా జన విజ్ఞానం,ఊరూరా ప్రజాస్వామ్య చైతన్యం వివిధ ప్రాంతాలలో నిర్వహించాలని ఊరూరా విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వేటపాలెంలోని చిన్న బజార్ సెంటర్ మహాత్మ గాంధీజీ విగ్రహం సెంటర్ వద్ద కరపత్రాలను అవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్త కె.కోట వీరయ్య పాల్గొన్నారు.ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు ప్రజాస్వామ్య, లౌకిక విధానం,సమసమాజం స్థాపనకై అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.నేటి ప్రజాస్వామ్యానికి పంచ ప్రమాదాలైన ధనం,కులం,మతం,మద్యం,నేరస్థ రాజకీయాలు ప్రభావితం చేస్తున్నాయని కోట అన్నారు.ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకుని మంచి ప్రభుత్వాలను ఎన్నుకో వాలని,పంచ ప్రమాదాల నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొని భారత రాజ్యాంగ లక్ష్యా లను రక్షించుకోవాలన్నారు. పట్టభద్రుల సంఘం వేటపాలెం అధ్యక్షుడు పత్తి వెంకట సుబ్బారావు, అభ్యుదయ భావాల వేదిక వల్లపట్ల నాగ మనోహర లోహియా,వల్ల మురళి కృష్ణమూర్తి,రామిశెట్టి సాయి,కె.భాగ్యలక్ష్మి, దేవరపల్లి వెంకటరెడ్డి, ఎం.అంకమ్మరావు, సాయి శ్రీనివాస్ ,సయ్యద్ నదీమ్,పింజల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైసీపీ ఎజెండా

విశాలాంధ్ర-యర్రగొండపాలెం: పేదల సంక్షేమం కోసమే వైసీపీని సీఎం జగన్మోహన్ రెడ్డి స్థాపించారని యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. వైసీపీ అధికా రంలో ఉంటేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. ప్రధానంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జగనన్న అహర్నిశలు కష్టపడి పాటుపడుతున్నారన్నారు. మొన్న జరిగిన సిద్ధం సభను విజయవంతానికి కృషి చేసిన పార్టీ అభిమానులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, సర్పంచి అరుణాబాయి, మాజీ ఏఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ చారిత్రాత్మకం: ఎమ్మెల్యే కోన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం: ఏ ఒక్క పేద కుటుంబం సొంతిల్లు లేకుండా ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసు కున్న ఇళ్ల పట్టాల పంపిణీ నిర్ణయం చారిత్రాత్మక మని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండల పరిధిలోని చందోలు సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోన రఘుపతి హాజరై లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా రిజిస్ట్రేషన్ ఖర్చు లేకుండా నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల పట్టాలు అందజేయడం చారిత్రాత్మక నిర్ణయం అని కొని యాడారు. పేదలకు సొంతిల్లు కల్పించటం పేదల జీవి తాలు వెలుగులు నింపుతుందన్నారు.లబ్ధిదారులు తమకు ఇచ్చిన పట్టాలను సచివాలయ కేంద్రాల నుంచి వెంటనే పొంది గృహాలు నిర్మించుకోవాలని ఆయన సూచిం చారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు.ఎక్కడా లోటుపాట్లు లేకుండా, పూర్తి పారదర్శకంగా పథకాలను అందిం చడం వల్ల నేరుగా ప్రజలకు ప్రతీ పథకం అందు తుందని తెలిపారు.జగనన్న ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. మంచి పనులు చేసే ప్రభుత్వానికి మహిళలు అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్ర మంలో ఎంపీపీ రామరాజు, మాజీ ఎంపీపీ బాజీ, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్, అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో పూడికలు తీయించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎండా కాలం వస్తున్నందున నీటి ఎద్దడి నివారణ కోసం గ్రామాల్లో ఉన్న చెరువుల్లో పూడికలు తీయించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోరారు. మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ అధికారి కార్యాలయంలో నిర్వహించారు.ఎవరైనా పీఎం కిసాన్ పడని వారు ఉంటే పొలం ఆధారాలు తీసుకొని వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఏడీ ఎఫ్రాయిమ్, ఏఓ సుమతి, నీటిపారుదలశాఖ ఏఈ పవన్, బోర్డు సభ్యులు గవిని యానాది,గుండూరి వెంకట్రావు, నల్లబోతు రేఖ,వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన కొండయ్య..

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులకు అండగా నిలిచి వారిలో జవసత్వాలు నింపి పార్టీకి పూర్వ వైభవం తీసుకుని వచ్చినందుకు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మద్దులూరి మాల కొండయ్యకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందనలు తెలిపి శభాష్ కొండయ్య అన్నారు. ఉండవల్లిలోని నారా లోకేష్ నివాసంలో ఆయనను కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని విషయాలను, బొప్పూడిలో ఈ నెల 17వ తేదీన జరిగే తెదేపా, జనసేన, భాజపాల ఉమ్మడి బహిరంగ సభ విజయవంతంపై చర్చించినట్లు సమాచారం.

కాంగ్రెస్‌పై విమర్శలు అనుచితం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సిద్ధం సభలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం అనుచితమని ఆ పార్టీ నాయకులు నీలం శామ్యూల్ మోజెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వంత నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు వాడుకుని జగన్ అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. మద్య నిషేధం అమలు చేస్తానని, నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయడం మరిచి పోయారన్నారు.ఇకనైనా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కర్రెద్దుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన మోపిదేవి

విశాలాంధ్ర - రేపల్లె : మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి రూ .4 కోట్ల 74 లక్షల 39 వేలుతో పలు అభివృద్ధి పనులను రాజసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు ప్రారంభించారు.మండలంలోని పెనుమూడి,చాట్రగడ్డ నల్లూరి నార్త్ కామరాజు గద్ద నార్త్, సింగుపాలెం, విశ్వేశ్వరం చోడయపాలెం, పిరాట్లంక, చెన్నుపల్లివారిపాలెం, రాజు కాల్వా,మోళ్లగుంట, తుమ్మల, కైతేపల్లి, ఊలిపాలెం, అరవపల్లి, గుడ్డికాయలంక, గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని చెప్పారు.పేదలకు నివేసిన స్థలాలను శాశ్వత రిజిస్ట్రేషన్ చేసి అందించడం జరిగిందన్నారు.గ్రామ సచివాలయ భవనాలు,సిసి రోడ్లు,హెల్త్ సెంటర్లు,ఆర్బికేలతో పాటు ప్రజల తాగునీటి అవసరాలకు ఓహెచ్ఎస్ఆర్ ప్లాంట్లను,పైప్ లైన్ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు.సంక్షేమ పథకాలలో కులమత బేధాలు చూడకుండా అర్హత ప్రామాణికంగా అనేక కుటుంబాలకు సాయం అందించడం జరిగిందన్నారు .రానున్న 2024 ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఇంచార్జ్ డాక్టర్ గణేష్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పార్టీలకు వర్గాలు రహితంగా అందరూ ఆదరించాలని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం పట్టణంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. సందర్భంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే అన్న రాంబాబు కట్ చేసి స్వీట్స్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్ బాల మురళీకృష్ణ పట్టణ వైసిపి అధ్యక్షులు మున్సిపల్ వయస్సు చైర్మన్ ఎస్.కె ఇస్మాయిల్ సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్ ఉన్నారు.

రైతు మహాధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఈ నెల 14వ తేదీన, ఢిల్లీలో జరిగే రైతు మహా ధర్నాకు మద్దతుగా నిరసన కార్యక్రమం జరుగుతుందని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బాణాల రామయ్య అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో ఇటీవల కాలంలో ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమాల్ని దేశవ్యాప్తంగా ప్రజ్వలింప చేసేందుకు రైతు, కార్మిక సంఘాలు, ఇతర ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున రైతులకు మద్దతుగా వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించాలని, గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రపంచ వాణిజ్య సంస్థలో భారతదేశం వైదొలగాలని, కోరుతూ ఈ నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. దానిలో భాగంగానే వారికి మద్దతుగా యర్రగొండపాలెంలో కూడా మార్చి 14న, అన్ని కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపడతామని ఆయన అన్నారు. రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య, రైతు సంఘం నాయకులు నక్కా తిరుపతయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వైసీపీకి ఘన విజయాన్ని అందించాలి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కనిగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ కనిగిరి పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి , కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, ఏఎంసీ చైర్మన్ సల్మాన్ రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పిటిసి కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి స్థానిక చెక్ పోస్ట్ ,గార్లపేట రోడ్డు, చింతలపాలెంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దద్దాల నారాయణ మాట్లాడుతూ దివంగత వైయస్సార్ ఆశయాలను అనుగుణంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి 14 సంవత్సరాల క్రితం పార్టీని స్థాపించి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు సైనికులు పనిచేసి వైఎస్ఆర్సిపి పార్టీకి అఖండ విజయం చేకూరేలా పనిచేయాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను రొట్టెలను అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యాలరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి, దేవకి వెంకటేశ్వర్లు, దేవకి రాజీవ్ , గోవర్ధన్ రెడ్డి,సూరసానిమోహన్ రెడ్డి, ఓకే రెడ్డి పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే విజయం సాధిస్తా

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గ ఓటర్లలో అధికశాతం చేనేత వర్గం ఉన్నదని,వైకాపా బీసీలకు చీరాల టికెట్ కేటాయించి తనకు అభ్యర్థిగా అవకాశం ఇస్తే విజయం సాధిస్తానని బీసీ కమిషన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ అవ్వారు ముసలయ్య అన్నారు.గతంలో మునిసిపల్ కౌన్సిలర్‌గా గెలిచి ప్రజల అభిమానం చూరగొన్నట్లు గుర్తుచేశారు.గత ఎన్నికలలో సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను దర్శి నియోకవర్గం పరిశీలకునిగా పంపిస్తే అధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే చీరాల టికెట్‌ను బీసీలకు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు, తనకు అభ్యర్థిగా అవకాశం ఇస్తే గెలుపును కానుకగా ఇస్తాననే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాలు అందిన వారు ఓటుతో సమాధానం చెప్పాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : బూచేపల్లి సుబ్బారెడ్డి వెంకాయమ్మ సుబ్బారెడ్డి కళ్యాణమండపం నందు చీమకుర్తి మండల స్థాయి వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న మెరుగు నాగార్జున మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించినటువంటి సంక్షేమ పథకాలే ప్రజలందరూ అందాయని, ప్రజానీకాన్ని తమ ఓటు ద్వారా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వైయస్సార్ ఆసరా చెక్కు అందిస్తూ మరియు వైయస్ జగన్మోహన్ రెడ్డికి పాలాభిషేకం చేసి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర- చీమకుర్తి : వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన రాజుపాలెం వైసీపీ బిసి నాయకులు వారికి టీడీపీ కండువా కప్పి ఆహ్వానించిన టీడీపీ అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్.ఒంగోలులో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియుటీడీపీ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో చీమకుర్తి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన వైసీపీ బీసీ నాయకులు రావులపల్లి వెంకటేష్, తనికొండ రవి,వదారపు ఏడుకొండలు,కుర్ర మల్లికార్జున్, రావులపల్లి శివ టీడీపీలో చేరినారు,వారికి సాదరంగా టీడీపీ కండువావేసి ఆహ్వానించారు.

316 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని రేగుమాను పల్లి గ్రామ పంచాయితీలు కొనకనమిట్ల వైద్యాధికారి ఎస్సీ బాలయ్య పర్యవేక్షణలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ ఎస్ పి బాలయ్యసయ్యద్ అబ్దుల్ వజిత్ కంటి డాక్టర్ పివి ప్రసాద్‌లు 316 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 82 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలయ్య మాట్లాడుతూ జగనన్న వైద్య శిబిరాల ద్వారా అందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ శైలజ హెల్త్ సూపర్వైజర్ టీ ప్రతాపరెడ్డి హెచ్చిశ్యామల ఎమ్మెల్ హెచ్‌పిలు ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'నాడు-నేడు'తో విద్యా వ్యవస్థలో పెను మార్పులు

చైర్మన్ నాగార్జున యాదవ్

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాడు నేడు పథకం ద్వారా విద్యా వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని ఏపీ ఈ డబ్ల్యూ ఐడిసి చైర్మన్ వై నాగార్జున యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో గల ఆదర్శ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నాడు నేడుతో మొదటి దశలో పూర్తిచేసిన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద విద్యార్థు లే అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం 18 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయడం జరిగిందన్నారు. తద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనలో విద్యార్థి వృద్ధికి పాటుపడడం జరిగిందన్నారు. అనంతరం పాఠశా లలో విద్యార్థులు భోజనం చేస్తున్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు, ఆర్ శ్రీవిద్య, కే రాముడు, వై అంజిరెడ్డి, సాదు వెంకటేశ్వర రెడ్డి, వై వి సుబ్బారావు, ఎం శివ నాగేశ్వరి, ఎం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు టీడీపీని ఆదరించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజలు టిడిపిని ఆదరించాలని మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెదుళ్ళ చెరువు గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని 2024లో ఆదరించాలని ఆరు పథకాలను అధికారంలో వచ్చిన వెంటనే ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆ పథకాలు ప్రజలకు మరుముఖ్యంగా మహిళలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చే విధంగా మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తయారు చేశారని కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వైసీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

దర్శి వైసీపీ సమన్వయకర్త బూచేపల్లి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని దర్శి నియోజకవర్గ వైయస్సార్ సిపి సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో వైయస్సార్ సిపి జెండాను ఆవిష్కరించిన అనంతరం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మొదటి నుండి కష్టపడి పనిచేసి జగనన్న వెంట నడవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బూచేపల్లి కుటుంబం పై నమ్మకంతో బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి ఇన్చార్జిగా అవకాశం కల్పించినందుకు రుణపడి ఉంటామన్నారు. ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకి రామయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, మండల వైసీపీ మాజీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చింతా శ్రీనివాస్ రెడ్డి, పసుపుగల్లు ఉపసర్పంచి బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, మేదరమెట్ల కోదండరామయ్య, ఇరుగుల కొండారెడ్డి, సుంకర రామిరెడ్డి, గొంది వెంకట అప్పారెడ్డి, జిల్లెలమూడి శివయ్య, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, మారెళ్ళ సర్పంచి గోపన బోయిన శ్రీనివాసరావు, సింగనపాలెం సర్పంచ్ కందిమల్ల గీతాంజలి, ఎంపీటీసీ తేలుకుట్ల బ్రహ్మం, ముండ్లమూరు మాజీ సొసైటీ అధ్యక్షుడు బద్రి సుబ్బారెడ్డి, ముళ్ళమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రెడ్డి, పోలదుగు చిరంజీవి (మాజీ సైనికుడు) ఉమ్మారెడ్డి భాస్కర్ రెడ్డి, మండల యువ నాయకుడు బైలదుగు కృష్ణ యాదవ్, అన్నపురెడ్డి ఆదినారాయణ రెడ్డి, మేడగం నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పామూరు : సంక్షేమ పథకాలు సృష్టికర్త జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి జిల్లా నాయకులు కల్లూరి రామిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లు అన్నారు. మంగళవారం వైసిపి 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన పామూరు వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయం ముందు వైసీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పేద బడుగు బలహీన వర్గాలు అర్హత ప్రామాణికంగా పార్టీలకు అతీతముగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత దేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, అంచురి సత్యంరెడ్డి, డైరెక్టర్ సలీం, ముడియం అనంతరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య పాల్గొన్నారు.

ఉగ్ర, తమ్మనేని సురేంద్ర రెడ్డిని అభినందించిన చంద్రబాబు

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, కనిగిరి మున్సిపాలిటీ కొత్తూరు 129 బూత్ ఇంచార్జ్ తమ్మనేని సురేందర్‌రెడ్డిని అభినందించారు. ఇటీవల కనిగిరి నియోజకవర్గంలో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో శంఖారావం బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారం జరిగింది. రాష్ట్రస్థాయిలో జరిగిన ప్రచార కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీలోని కొత్తూరు 129 బూత్ ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రజలకు రెండు వారాలు పాటు సూపర్ సిక్స్‌లోని పథకాలను ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్‌లో ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, తమ్మినేని సురేందర్ రెడ్డితో మాట్లాడి అభినం దించడం జరిగింది. రాబో యే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు సైనికులుగా పనిచేసి మినీ మేని ఫెస్టో, బిసి డిక్లరేషన్ మహాశక్తి పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అవగాహన కల్పించాలన్నారు.

మాదిగ అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోటి మాదిగ

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఈ నెల 17న రైల్వే రోడ్డులో మాదిగ అమర వీరుల సంస్మరణ సభ జయప్రదం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ కోరారు. అనంతరం మాదిగ అమర వీరుల సంస్మరణ సభ కరపత్రం రావినూతల కోటి మాదిగ ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభం అయింది. ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్ ద్వారా చట్ట బద్ధత కల్పించాలనే పోరాటంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ మొదటి దశలోనే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో మాలల దాడులకు గురై ప్రాణాలు అర్పించిన, సిర్రా నాగేశ్వరరావు మీరా సాహెబ్‌లను జాతి కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అంకితమించిన తెల్లబండ్ల రవి మాదిగ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ గాంధీభవన్ ఘటనలో అమరులైన సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగల మరణాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ప్రత్యక్ష పోరాటంలో అసువులు బాసినప్రభాకర్ ఇలా అనేక మంది కార్యకర్తల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉంది అన్నారు. ఎమ్మార్పీఎస్ కొండపి నియోజకవర్గ ఇంచార్జి రేణమాల మాధవ మాదిగ,సింగరాయకొండ మండల అధ్యక్షులు రావినూతల వెంకటేష్ మాదిగ, మండల కో - కన్వీనర్ సూరపోగు మోజెష్ మాదిగ, గాలి ప్రకాష్ మాదిగ, సంతోష్, తిమోతి, జాని, అజయ్, శేఖర్, రవి, కిరణ్, కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేజీబీవీలలో ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-పీసీపల్లి : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి సుజాత ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6, 11వ తరగతుల్లో ప్రవేశానికి వీటితోపాటు 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఓటు వేసే విధానంపై అవగాహన

విశాలాంధ్ర-తర్లుపాడు : ఈ ఏడాది ఏప్రిల్‌లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఏ విధంగా ఈవీఎంలపై ఓటు వేయాలో సెక్టర్ అధికారి టి.వెంకటే శ్వర్లు మండల కేంద్రమైన తర్లు పాడులో శ్రీ పట్టాభి రామస్వామి ఆలయం వద్ద, సచివాలయం వద్ద, ముదిరాజ్ కాలనీలో, ఎస్సీ పాలెంలో మరికొన్నిచోట్ల ప్రజలు ఓట్లు ఏ విధంగా వేయాలో సంపూర్ణమైన అవగాహనాన్ని కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవే శపెట్టిందని సెక్టార్ అధికారి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామంలో పలుచోట్ల ఈవీఎం లపై ఓటు ఎలా వేయాలో అనే అంశంపై ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో సెక్టర్ అధికారిని టి వెంకటే శ్వర్లుతో పాటు, బివిల్‌వోలు, వీఆర్వో, ఎన్ భాస్కర్‌రెడ్డి, సచివాలయ రవితేజ, వీఆర్‌ఏలు, సిహెచ్ చెన్నయ్య, రంగారావు, రసూల్, ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, వీఆర్ఏలు పాల్గొన్నారు.

కొల్లూరులో ఫ్లాగ్‌మార్చ్

విశాలాంధ్ర, కొల్లూరు : ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో నిర్వ హించడానికి అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు చేపడు తున్నట్లు కొల్లూరు ఎస్ఐ రవీంద్రరెడ్డి అన్నారు. మంగళవారం కొల్లూరు వీదుల్లో బీఎస్ఎఫ్, స్థానిక పోలీసులతో ప్రజలు శాంతి యుతంగా మసలు కోవాలన్న అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మండల కేంద్రం కొల్లూరు ఎస్సీ ఏరియా, బైపాస్‌రోడ్డు, కాలేజ్ రోడ్డు, గౌడపాలెం, లాక్ సెంటర్ ప్రాంతాల మీదుగా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.

టీడీపీ, జనసేన సంయుక్త సమావేశం

విశాలాంధ్ర - యద్దనపూడి : బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో టీడీపీ, జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపటానికి ఈ ప్రత్యేక సమావేశం అని, వైసీపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం అప్పుల కుప్పగా తయారు చేసిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారకరామా రావు, రాయపాటి సీతయ్య, కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, వజ్జా సుబ్బరామయ్య, కర్లపూడి నారాయణస్వామి, ఈరప్పనేని వాసు,సింగ్ చంద్రశేఖర్, సూరిశెట్టి శ్రీనివాస రావు, షేక్ బాజీ,కొండల రాయుడు, రాజేష్, శివాజీ, నిమ్మల సాంబశివరావు, పెరవల్లి వెంకట్రావు, జనసేన మండల అధ్యక్షులు గనిపిశెట్టి అయ్యప్ప, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్,అహ్మద్ తదితర టీడీపీ,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే జగన్ ధ్యేయం

విశాలాంధ్ర-అద్దంకి ; మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వైఎస్సార్ చేయూత 4వ విడత చెక్కుల పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రతి అక్కా చెల్లెమ్మలు ఎల్లప్పుడూ నవ్వుతూ ఉండాలన్న సంకల్పంతో జగన్ చేయూత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు పథకాల డబ్బులు జమచేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. చేయూత ద్వారా మహిళలు వివధ రకాల వృత్తుల ద్వారా వారి జీవనోపాధులు పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌డిఏ పిడి సీహెచ్ కృష్ణ మాట్లాడుతూ చేయూత పథకం అద్దంకి నియోజకవర్గంలో 15వేల మంది మహిళలకు 105 కోట్లమేర లబ్ది చేకూరినట్లు తెలిపారు. అనంతరం చేయూత చెక్కును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ,ఎంపిపి అవిశన జ్యోతి,కమీషనర్ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - కర్లపాలెం : వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా కర్లపాలెం మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కోన రఘుపతి కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ముందుగా ఆయన జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతా రామిరెడ్డి, వైఎస్సార్ మండల మహిళా అధ్యక్షురాలు పోతు రాజు వెంకటేశ్వరమ్మ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రేపు డాక్టర్ ఉగ్ర ఆత్మీయుల సమావేశం

- సైకిల్ ఎక్కనున్న ఎంపీటీసీ ఆకుపాటి
- టీడీపీలో జోష్ నింపుతున్న వలసలు

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 14న కనిగిరి తెలుగుదేశం పార్టీ, జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆత్మీయల సమావేశం అంకాలమ్మ వీధిలో కాపు సంఘం నాయకులు ఆకుపాటి రమణయ్య ఇంటి వద్ద జరుగునున్నది. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లుకు తెలియజేసి, ఉగ్ర నరసింహారెడ్డి అనుమతి తీసుకొని కాపు నేతలు ఏర్పాటు చేస్తున్నారు. సమావేశంలో పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పోతరాజు వెంకటరత్నం, వార్డ్ మెంబర్ ఆవుల నారాయణ, నీరుకట్టు రసూల్, గద్దె శేషుతో పాటు పలు కాపు కుటుంబాలు ఉగ్ర నరసింహ రెడ్డి సమక్షంలో సైకిల్ ఎక్కుతున్నట్టు ప్రచారం సాగుతుంది. మండలంలో టిడిపిలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో టిడిపిలో జోష్ రోజు రోజుకి పెరుగుతున్నది. త్వరలో పట్టణంలో ముస్లింలు ఆత్మీయ సమావేశం నిర్వహించి టిడిపిలో చేరేందుకు పావులు కదుపుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత టిడిపిలోకి మరింత వలసలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన కనిగిరిలోని ఏడవ వార్డులో సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ వర్గం కనిపించకపోవడంతో వైసీపీలో వర్గ పోరు తీవ్రంగా ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కొంతమంది అయితే వైసీపీ అభ్యర్థి మారుతాడు అన్న ప్రచారం కూడా మరోవైపు బీఫామ్ నాకే వస్తుందని తన అనుచరుల వద్ద కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు వ్యక్తపరుస్తున్నట్లు సమాచారం. మంగళవారం పామూరులో జరిగిన వైసిపి ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ వర్గం హాజరు కాలేదు. దీంతో టీడీపీ కార్యకర్తలలో జోష్ పెరుగుతుండగా, వైసీపీ నాయకులు మాత్రం గెలుపు మాదే అంటూ గాంభీరం ప్రదర్శిస్తున్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు పరస్పర సహకారం

విశాలాంధ్ర-పర్చూరు: ఎన్నికలు సజావుగా జరగటానికి అధికారులు, జర్నలిస్టులు పరస్పర సహకారంతో పనిచేయాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గంధం రవీందర్ తెలిపారు. స్థానిక శ్రీఅద్దంకి నాంచారమ్మ కళ్యాణమండపంలో మంగళవారం నియోజకవర్గ స్థాయిలో జర్నలిస్టులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నప్పుడు నగదు చెల్లింపు వార్తలను నిలుపుదల చేయాలని, ప్రకటనల ప్రచురించే ముందు అధికారుల వద్ద నుండి అనుమతి తీసుకోవాలని సూచించారు. కులాన్ని, మతాన్ని, వ్యక్తిగతంగా చేసే అరోపణలను ప్రచరించరాదని, పారదర్శకంగా వార్తలు ప్రచురించేలా సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో మొత్తం 295 పోలింగ్ కేంద్రాలలో 62 సమస్యాత్మాక కేంద్రాలు ఉన్నాయిని, 38 మంది సెక్టార్ అధికారులను నియమించారని, ఒక్కొక్కరికి 8 కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను కేటాయించామని తెలిపారు. సమావేశంలో తహశీల్దార్లు సుబ్బయ్య, సంధ్యశ్రీ, నాగరాజు, మెహర్‌కుమార్, ప్రమీల, ఫణీంద్రబాబు ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

విశాలాంధ్ర - బల్లికురవ : అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతోమంది నిరుపేదల పాలిట సీఎం సహాయ నిధి ఒక వరమని బల్లికురవ మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర్‌రావు అన్నారు. అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి చొరవతో మండల పరిధిలోని ఇద్దరుకు సీఎం సహాయనిధి చెక్కులను మంజూరు చేయించారు.మంగళవారం మండల పరిధిలోని మల్లాయపాలెం,కొప్పెరపాడు గ్రామాలకు చెందిన ఇద్దరుకు 78000 సీఎం సహాయనిధి చెక్కులను బల్లికురవ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిసలు కృషి చేస్తున్నారన్నారు.వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.తనపై నమ్మకం ఉంచి మండల కన్వీనర్ బాధ్యతలు అప్పగించినందుకు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో హానిమిరెడ్డి గెలుపుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.నేను పార్టీ మారుతున్నానని వస్తున్న పుకార్లలో నిజం లేదని తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతనన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చెంతల అంజలి శ్రీనివాస్,మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి,మంచాల శ్రీనివాస రెడ్డి,మద్దినేని అశోక్ తదితరులు ఉన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -కురిచేడు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అలాగే జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆదేశానుసారం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బూచేపల్లి అభిమానులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ జెండాను ఆవిష్కరించి కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో పేదలకు పెత్తందారులకు జరుగుతున్న ఎన్నికలని దర్శి నియోజకవర్గం నుంచి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి రెండవసారి వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు అలాగే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం దళితవాడలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నుసం వెంకట నాగిరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

షేక్ మహబూబ్‌కు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు మాజీ కోఆప్షన్ నెంబర్ షేక్ పేర్ల మస్తాన్ వలి సోదరడు షేక్ మహబూబ్ మంగళవారం గుండెపోటు మరణించారు. ఈ క్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యాసీన్ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మహబూబ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ రిజ్వాన ఖలాక్, విజేత కాలేజ్ డైరెక్టర్ అరుణోదర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

కలలు నిజం చేసుకోండి: సర్పంచ్

విశాలాంధ్ర-పెద్దారవీడు : జీవితమంటే కలలను నిజం చేసుకోవడమేనని మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, సుంకేసుల సర్పంచ్ గుద్దెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వీడ్కోలు సభ ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జీవితాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవడం విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. జీవితానికి దశ, దిశ నిర్దేశించేది చదువు ఒక్కటే మార్గం అని, చదువుతోపాటు క్రీడలలోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు. క్రీడలలో గెలుపు ఓటమి లాగే జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదురవుతాయని పేర్కొన్నారు. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్న నాడే జీవితంలో విజయం సాధిస్తామన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులు తెచ్చుకొని గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు అట్టలు, పరీక్షకు సంబంధించిన సామాగ్రి సర్పంచ్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు, చైర్మన్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థుల పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ దుగ్గి చిన్ననారారెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - వేమూరు : మరి కొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న దృష్ట్యా ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా రాజకీయ పక్ష నాయకులు కూడా సహకరించాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంత రాయుడు తెలియజేశారు. ప్రతి మంగళవారం నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో భాగంగా రాజకీయ పక్షాలు ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో ఎన్నికలు నోటిఫికేషన్ వస్తుందని, త్వరతగతిన ఎన్నికలకు సంబంధించిన, ఓటరు జాబితాలకు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఐదు మండలాల తాసిల్దారులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

జనసేనలోకి 40 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని పుల్లగూరపల్లి పంచాయతీ, గుంతంచెన్నంపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలు వైసీపీ నుంచి జనసేనలో చేరారు. మంగళవారం కనిగిరి జనసేన ఇన్‌ఛార్జి వరికూటి నాగరాజు సమక్షంలో స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో టీడీపీ,జనసేన పార్టీ అధ్యక్షులు జానపాటి రాజశేఖర్, గిరిబాబు, సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో 40 కుటుంబాలు జనసేనతీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి జనసేనపార్టీ ఇన్‌చార్జి వరికూటి నాగరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వచ్చేది టీడీపీ, జనసేన అని ఎవరు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన భయపడవద్దని, జనసేనలో చేరాలంటే ధైర్యంగా చేరవచ్చన్నారు. ముందుముందు వైసీపీ నుంచి జనసేనపార్టీకి భారీ ఎత్తున చేరికలు ఉంటాయని అన్నారు. మంగళవారం జనసేన పార్టీలో మహిళలు సైతం ముందుకువచ్చి జనసేనతీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటా వెంకటేశ్వర్లు, రాంబాబు, ఊసా శ్రీను, తోట బాబు, మురళి, సంగిశెట్టి సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : పది విద్యార్థులు పరీక్షలు ధైర్యంగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కుమ్మరి దేవ కరుణ తెలిపారు. మంగళవారం మండలం పరిధిలోని కేబి పాలెంలో జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు,ఎగ్జామినేషన్ ప్యాడ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాల్వేషన్ చర్చి,ఆర్మీ పాస్టర్,మార్పు ఆనంద్ తదితరుల పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని బేస్తవారిపేటలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జంక్షన్ లోని దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బి. వెంకటరాజు, వైస్ ఎంపీపీ డి. ఖాజామియా, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, మాజీ జడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దర్శి : ఆవిర్భావ దినోత్సవాన్ని దర్శి లో ఘనంగా నిర్వహించారు. స్థానిక పొదిలి రోడ్ లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ దర్శి నియోజకవర్గ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ 12 సంవత్సరాల పూర్తి చేసుకున్నవని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మరెన్నో అన్నారు. నవరత్నాల భాగంగా పథకాలన్నీ ప్రజలకు అందే విధంగా ఆయన మనం తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా మహిళలకు సీఎం అందించిన వరం: కుందురు

విశాలాంధ్ర-గిద్దలూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా పథకం మహిళలు ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో మంగళ వారం గిద్దలూరు రూరల్, అర్బన్, రాచర్ల, కొమరోలు మండలాల మహిళలకు ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం వలన మహిళ సాధికారత మరింత మెరుగుపడి గ్రామీణ పట్టణ ప్రాంతా ల్లోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనం దంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమన్నారు. వైఎస్సార్ ఆసరా,చేయూత,సున్నా వడ్డీ,జగనన్న తోడు పథకాలతో మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అన్ని నామినేషన్ పోస్టుల్లో 50 శాతం మహిళలకు కేటాయించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. గిద్దలూరు రూరల్ అర్బన్, కొమరోలు, రాచర్ల సెర్ప్, మెప్మా ద్వారా మంజూరైనా వైఎస్సార్ చేయూత చెక్కులను పంపిణీ చేశారు. గత ప్రభుత్వం రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. మహిళలు వేలాదిగా తరలి వచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కేపీ నాగార్జున రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, మార్కెట్ యార్డు డైరెక్టర్‌లు, పలు కార్పొరేషన్ డైరెక్టర్‌లు, నగర పంచాయతీ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మహిళా మార్ట్‌లో బలవంతపు కొనుగోళ్లు

- మార్ట్‌లో కొంటేనే ఆసరా డబ్బులకు సంతకాలు పెడతాం
- డ్వాక్రా మహిళలపై అధికారుల ఒత్తిడి
- మార్ట్ లెక్కలపై అనుమానాలు

విశాలాంధ్ర-ఒంగోలు క్రైమ్ : డ్వాక్రా మహిళల కోసం అంటూ సమాఖ్య ఖాతాల నుంచి డబ్బులు తీసుకుని జగనన్న మహిళా మార్ట్‌లు ఏర్పాటు చేశారు. ప్రతి డ్వాక్రా సంఘంలో మహిళలు తప్పనిసరిగా అక్కడే కొనుగోలు చేయాలని అధికారులు బలవంతం చేస్తున్నట్లు డ్వాక్రా మహిళలు విమర్శిస్తున్నారు. ఎవరైనా తక్కువ ధరకు వస్తే వస్తువులు కొనుగోలు చేయడానికి ఇష్టపడ తారు కానీ బయటకు జగనన్న మహిళా మార్టుకు తేడా లేకపోవడంతో మహిళలు కొనుగోలు చేసేందుకు వెను కాడుతున్నారు. దీంతో మెప్మా సిబ్బంది వారి కింద ఉండే ఆర్పిలపై ఒత్తిడి చేసి వారి ద్వారా డ్వాక్రా మహిళలను కొనుగోలు చేయించాలని ఒత్తిడి చేస్తున్నట్టు సమాచారం. అప్పటికి కొందరు డ్వాక్రా మహిళలు కొనుగోలు చేయ కుంటే వారికి ఆసరా డబ్బులకు సంతకం పెట్టనని అధి కారులు బెదిరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ బలవంతపు కొనుగోళ్లపై డ్వాక్రా సంఘాలు వ్యతిరేకత చూపుతున్నారు. అయినప్పటికీ జగనన్న మహిళా మార్ట్ లోనే కొనుగోలు చేయించాలని ఉద్దేశంతో అధికారులు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో డ్వాక్రా సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మహిళా మార్ట్ లెక్కలు చూపాలని ఆర్పీల ఒత్తిడి

జగనన్న మహిళా మార్ట్ సమాఖ్యల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మార్ట్ ఏర్పాటుచేసి ఇప్పటికి ఆరు నెలలు కావస్తుంది. ఈ మార్ట్ కు ఒక కమిటీ ఏర్పాటు చేశారు. అయితే మార్ట్ లో అమ్మకాలు ఎంత జరిగాయి ఎంత లాభాలు వచ్చాయి అనే విషయంపై సమావేశం ఏర్పాటు చేసి లెక్కలు చూపాలని ఆర్పీలు అధికారులు అడుగుతున్నట్లు సమా చారం. అయితే ఇప్పటివరకు అధికారులు లెక్కలు చూపకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. దీంతో కొంతమంది ఆర్పిలు నేరుగా అమరావతిలోని కార్యాలయానికి వెళ్లి ఎండిని కలిశారు. అయితే ఈ విషయాలపై అక్కడ అధికారులతోనే మాట్లాడాలని వారికి చెప్పి పంపారు. అధికారులు మాత్రం కార్యక్రమాలకు అవసరం అయితే సమావేశాలు ఏర్పాటు చేసి వాటికి డ్వాక్రా మహిళలను తరలించాలని మాత్రమే చెప్తున్నారు తప్ప మార్ట్ లెక్కలపై నోరు విప్పడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మార్ట్‌లో మాత్రం ప్రతిరోజు లక్షల్లో వ్యాపారం జరగాలని అధికారులు టార్గెట్లు ఇస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు జగనన్న మహిళా మార్ట్ లెక్కలు చూపెందుకు సమావేశం ఏర్పాటు చేయాలని డ్వాక్రా సంఘాల నాయకులు కోరుతున్నారు దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

వైసీపీలోకి 60 బీసీ కుటుంబాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని 60 కుటుంబాల వాల్మీకి నగర్ వాల్మీకులు గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం శాసన సభ్యులు కుందూరు నాగార్జునరెడ్డి సమక్షంలో వై యస్సార్ పార్టీలోకి మారారు. సాదరంగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కుందూరు నాగార్జునరెడ్డి. మండలంలో మేజర్ పంచాయతీ అయిన ముండ్లపాడు గ్రామ సర్పంచ్ పదవి విజయావకాశాలకు వాల్మీకి ఓటింగ్‌కి చాలా ప్రాధాన్యత ఉంటుంది. గతంలో ఎమ్మెల్యే, సర్పంచ్ ఎన్నికల్లో వాల్మీకుల మూకుమ్మడి వోటింగ్ వలన పంచాయతీలో గెలుపుకు కీలకంగా మారిన వాల్మీకులు. చిన్న చిన్న సమస్యలతో పార్టీకి దూరంగా ఉన్నప్పటికీ బొమ్మని వెంకటేశ్వర్లు, మండ్ల రంగస్వామి (బువ్వన్నా), ఎదమ రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 80శాతం వాల్మీకి ఓటింగ్ వైసీపీకి అనుకూలమైనట్టు చెబుతున్న గ్రామస్థాయి నాయకులు. మేజర్ పంచాయతీ అయిన ముండ్లపాడు అభివృద్ధి పై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని, తమకున్న నీటి సమస్య గురించి కుందూరు నాగార్జునరెడ్డికి వాల్మీకులు తెలుపగా ఖచ్చితంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, నీటి సమస్య పరిష్కారానికి వెంటనే బోర్ వేయిస్తానని కుందూరు నాగార్జునరెడ్డి గ్రామస్తులకు తెలిపారు. అలాగే త్వరలో గ్రామానికి వచ్చి ప్రతీ ఒక్కరిని కలుస్తానని తెలిపారు.

వివాహ వేడుకలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతుని పాడు : కనిగిరి పట్టణంలోని పాతూర్ నందు గవడకట్ల చిన్న మాలకొండయ్య కుమార్తె మౌనిక వివాహ వేడుకల కార్యక్రమానికి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని పెళ్లి కుమార్తె మౌనికను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,పెంచికల రామకృష్ణ,మాసేపోగు ఎర్రయ్య, మాలపాటి గోపాల్ రెడ్డి,కొండపోగు రాబర్ట్, కాటేపల్లి చిన్న ఆవులయ్య, మరియు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేడు మాజీ కలెక్టర్ గుమ్మలకర్రకు రాక

విశాలాంధ్ర-వెలిగండ్ల: లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ కలెక్టర్ విజయ్ కుమార్ ఆయన సతీమణి విజయశ్రీ బుధవారం గుమ్మల కర్ర గ్రామానికి విచ్చేయుచున్నారు. వీరు నాగులవరం సర్పంచ్ దమ్ము లక్ష్మీ కుమారి మామయ్య, కేశవుల తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.

ప్రజా సంక్షేమమే వైసీపీ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పరుగులు పెట్టేందుకు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మార్కాపురం నియోజక వర్గ ఎమ్మెల్యే, గిద్దలూరు సమన్వయకర్త కుందూరు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 13 వసంతాలు పూర్తి చేసుకొని 14 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్థానిక రాచర్ల గేట్ సెంటర్లో నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కుందూరు నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న గడచిన 13 ఏళ్లలో ఎన్నో సవాళ్లను అధిగమించి, సంపూర్ణ ప్రజాబలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 95 శాతం హామీలను అమలు చేయడమే కాక, చెప్పని హామీలతోపాటు, అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నార న్నారు. గత 12 సంవత్సరాల ప్రజా క్షేత్రంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించారన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల 10 నెలలుగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేసిందన్నారు. చరిత్రపుటలు ఎరుగని విప్లవాత్మక పాలనతో రాష్ట్రంలో ప్రతి గడప గడపకు ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా,పరోక్షంగా మేలును చేకూర్చారన్నారు. ఏ రాష్ట్రంలోలేని విధంగా జగనన్న అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ వాహన మిత్ర, వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫ, వైయస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ కాపు నేస్తం, ఈ బీసీ నేస్తం తదితర సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టిన ఘనత కేవలం ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్లు,వార్డు కౌన్సిలర్స్,కోఆప్షన్ సభ్యులు, రాష్ట్ర,జిల్లా పలు అనుబంధ కమిటీ సభ్యులు,డైరెక్టర్ లు, మండల టౌన్ కన్వీనర్లు, టౌన్ జెసిఎస్ ఇంచార్జులు,సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : నూతనంగా అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీక రించిన టి.పి.విఠలేశ్వర రావు మంగళవారం కలెక్టర్ పి.రంజిత్ బాషాను కలెక్టర్ చాంబ ర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన అధికారి

విశాలాంధ్ర-బాపట్ల : నూతనంగా జిల్లా సహకార అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.శాంసన్ మంగళవారం కలెక్టర్ రంజిత్‌బాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సమన్వయంతో టీడీపీ విజయానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే



విశాలాంధ్ర-అద్దంకి : రానున్న ఎన్నికల్లో అహంకార నిరంకుశ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సమన్వయంతో పనిచేయాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కామేపల్లి కళ్యాణమండపం నందు పట్టణ 7వ క్లస్టర్ తెదేపా శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల్లో ఓటర్ జాబితాల ఆధారంగా ప్రతి కార్యకర్త 60 ఇళ్ళు ఎంచుకొని పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రధానంగా ప్రత్యర్థి పార్టీవారు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించినా ఆవేశాలకు లోనుకాకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ వార్డుల్లో తెదేపా మెజారిటీ వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలన్నారు. ఓటర్ జాబితాపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని టీడీపీ,జనసేన,బీజేపీల చారిత్రక పొత్తు ఏర్పడిందన్నారు.

సమస్యలపై ఎంపీపీ వినతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా అభివృద్ధి కమిటీ దిశా సమావేశంలో హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం కనిగిరి టు వేములపాడు వెళ్లే రహదారి పూర్తిగా గుంతల తోటి ప్రయాణానికి చాలా ఇబ్బందిగా ఉన్నందున దానికి సంబంధించిన రోడ్డు కాంట్రాక్ట్ పనులు త్వరగా పూర్తి చేయాలని లేదా తాత్కాలికంగా గుంతలు పూడ్చి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కలెక్టర్ దినేష్ కుమార్‌కు హనుమంతునిపాడు ఆమె తెలియజేశారు.వెంటనే కలెక్టర్ స్పందించి స్వయంగా మండలానికి వచ్చి పరిశీలించి సమస్యను తొలగిస్తానని హామీ ఇచ్చారు.

బాపట్ల టికెట్ నాదే.. గెలుపు నాదే: కోనా

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి నేను వైసీపీ కార్యకర్తనని చెప్పుకునేలా పని చేశానని ఎమ్మెల్యే కోనా రఘుపతి తెలిపారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం బాపట్ల నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఆయన పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో మాట్లాడుతూ రాబోతున్న ఎన్నికలలో మళ్లీ బాపట్ల టికెట్ నాదే అని ఘంటాపథంగా స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానమే లేదన్నారు. రఘుపతికి ఈసారి టికెట్ లేదని కొందరు ప్రచారం చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బాపట్లలో నాకన్నా మెరుగైన నేత ఉంటే టికెట్ ఇవ్వమని జగన్‌తో చెప్పాన్నారు. బాపట్లలో నేను ఉన్నా లేకున్నా వైసీపీ తిరుగులేని శక్తిగా తయారు చేస్తానని గత పదేళ్ల క్రితమే జగన్మోహన్ రెడ్డికి తెలిపానన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు అనేది ముఖ్యం కాదని స్థానికంగా పార్టీ బలోపేతం చేసి ముచ్చటగా మూడవసారి వైఎస్సార్సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ పదేళ్లలో ఎంతోమందిని ఎంపీపీలుగా, జడ్పీటీసీలుగా, సర్పంచ్‌లుగా చేశాననే తృప్తి ఉందన్నారు. 10వ తేదీన మేదరమెట్లలో జరిగిన సిద్ధం విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం నుంచి సిద్ధం సభకు 14,000 మంది తరలి వెళ్లడం శుభపరిణామం అన్నారు. నియోజకవర్గంలో వైసీపీకి ప్రజాదరణ రోజు రోజుకి పెరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో బాపట్ల ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి ఇద్దరం గెలిచి సీఎం జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు నల్లమోతు రూతురాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, జోగి రాజా, చేజర్ల నారాయణరెడ్డి, గవిని కృష్ణమూర్తి, ఎంపీపీ చన్నపోతుల హరిబాబు, చల్లా రామయ్య, గేరా మని భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే వైసీపీ లక్ష్యం: రమణారెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమంటూ మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బస్టాండు సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా పార్టీ కార్యాలయానికి విచ్చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఇన్‌చార్జ్ రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి కె.గ్రేస్ దేవానంద్ తదితరులు భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో పార్టీ ఆవిర్భావం తర్వాత జగనన్న నేతృత్వంలో పెను సంచలనాలను సృష్టిస్తూ దేశం యావత్తూ వైసీపీ పాలన వైపు చూసేలా చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాలను కైవసం చేసుకుని చరిత్ర తిరగ రాస్తుందంటూ వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, గుంటు పోలయ్య, బత్తుల వెంకటసుబ్బయ్య, నూనె వెంకటరెడ్డి, గుంటు అజయ్, షేక్.గఫార్, గొంగటి పోలిరెడ్డి, బందారు రాజు, ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, ఎగ్గోని క్రిష్టారెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం..

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని మాజీ కలెక్టర్ నేషనల్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు విజయ్ కుమార్, మాజీ సీబీఐ జేడీ జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం ఆల్ ప్రజా తెలుగు పార్టీ జాతీయ అధ్యక్షులు కటికల సౌభాగ్య రావు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలలో ప్రజల భాగస్వామ్యం లేకపోవడం పంచాయతీ సర్పంచ్‌ల నిర్ణయాలు తీసుకుని పరిస్థితి లేకపోవడం వాలంటీర్లు చెప్పిన దానిపై ప్రభుత్వ నిర్ణయాలు ఉండటం బాధాకరం అన్నారు.అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ అయోమయ పరిస్థితిలో తీసుకెళ్లటం ప్రజలు సొంత నిర్ణయాలు తీసుకోలేని విధంగా సమాచారాన్ని పంపిస్తునారన్నారు. యువతరం రాజకీయాల్లో లేకపోవడం రెండు తరాల నుండి చేస్తున్నటువంటి వారే మళ్లీ పోటీ చేస్తూ ఉండటం వంశపారంపర్య రాజకీయాలు అలవాటైపోయిందన్నారు. మహిళలకు ప్రాధాన్యత లేకపోవడం మహిళలకు ఆర్థిక స్వాలంబన లేకపోవడం వారిపై అఘాయిత్యాలు కార్యక్రమాలు జరగటం వలన వాటిని నియంత్రించే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ప్రకృతి విధ్వంసం ఇసుక మట్టి కొండలు వంటి సహజ వనరులను ప్రభుత్వ నాయకులు అవినీతి అక్రమంగా తరలిస్తున్నారు. రెండు కుటుంబాలు నాలుగు పార్టీలతో రాజకీయ వ్యవస్థ మొత్తం వారి చుట్టే తిరగటం వల్ల అక్రమ అవినీతి రాజకీయాలు నేటి కాలంలో జరుగుతున్నాయన్నారు. ఆల్ తెలుగు ప్రజా పార్టీ అధ్యక్షులు కటికల భాగ్య శివరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కుటుంబ పార్టీలు ఆధిపత్యం కోసం పోరాడుతున్నాయన్నారు. టిడిపి పార్టీ బిజెపి పార్టీతో ఎటువంటి షరతులు లేని పొత్తు పెట్టుకొండి అంటే అది లొంగుబాటే గాని పొత్తు కాదు అన్నారు.ఈ సమావేశంలో సీబీఐ మాజీ జైభారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకులు జేడీ లక్ష్మినారాయణ, ప్రబుద్ధ రిపబ్లిక్ పార్టీ అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు ఆయా పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దోర్నాలలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాల్లో మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, ఎంపీపీ భర్త గుమ్మా పద్మజ యల్లేష్ వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం దోర్నాలలోని స్థానిక నటరాజ్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న గుడిపాడు ఎంపీటీసీ రాజకృష్ణ, దోర్నాల ఉపసర్పంచి రసూల్, యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి,మల్ల రెడ్డి,లింగారెడ్డి, నూరు బాషా కార్పొరేషన్ డైరెక్టర్, కాసిం పీరా, జంకె సుబ్బారెడ్డి, జోగి వెంకట్ నారాయణ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏబీఎం ఆస్తులు చట్టబద్ధంగానే కొనుగోలు చేశా..

పారిశ్రామికవేత్త నాదెళ్ల సుబ్రమణ్యం వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్‌లో గల భూమిని కావలిలోని పీఏబీసీ నుండి చట్టబద్ధంగానే లావాదేవీలు జరిపి కొనుగోలు చేశానని ప్రముఖ పారిశ్రామికవేత్త నాదెళ్ల సుబ్రమణ్యం అన్నారు. ఇటీవల కాలంలో ఏబీఎం ప్రాపర్టీని తిరిగి ఆ సంస్థకే అప్పచెప్పాలని ఆ స్థలంతో ఎలాంటి సంబంధం లేనివారు ఆందోళన చేస్తూ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అందుకు స్పందిస్తూ నాదెళ్ల సుబ్రమణ్యం మాట్లాడుతూ 1996-97వ సంవత్సరంలో ఆ రోజుల్లో స్థలాన్ని కొనుగోలు చేసి చాలా మందికి విక్రయించడం జరిగిందని అన్నారు. ఆ స్థలాల్లో గత 25 సంవత్సరాల నుంచి నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్నారని అన్నారు. వారందరినీ ఇబ్బందులను పెట్టాలనే ఉద్దేశంతోనే కొంతమంది పనిగట్టుకొని ఆందోళన చేయడం మంచిది కాదన్నారు. అలాగే ఏబీఎం ఆస్తులను తిరిగి అప్పచెప్పాలని హైకోర్టు ఆదేశించిందని వారు పేర్కొనడం కరెక్ట్ కాదని అన్నారు. ఎన్ఎస్ నగర్‌లో ల్యాండ్ అప్రూవల్ లేని నిర్మాణాలకు నోటీసులు ఇవ్వాలని మాత్రమే హైకోర్టు చెప్పిందని దాన్ని మరో రకంగా చిత్రీకరించి ఈ ప్రాపర్టీని ఏబీఎంకు అప్పచెప్పాలని చెప్పడం అర్థరహితమని ఆయన అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్న ఎన్ఎస్ నగర్‌లోని ప్రజలకు భవిష్యత్తులో ఇబ్బందులు కలిగిస్తే అటువంటివారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

కర్లపాలెంలో పోలీసు కవాతు

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ట్రైనీ డీఎస్పీ శ్రీవిద్య తెలిపారు. మండలంలోని నల్లమోతువారిపాలెం, ఏట్రవారిపాలెం, పాతసందాయపాలెం,కొత్తసందాయపాలెం గ్రామాల్లో పోలీసే బలగాలతో కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ప్రజలు ఎటువంటి గొడవలకు వెళ్లరాదని వివరించారు. ఈ కవాతులో గ్రామీణ సీఐ హజరతబాబు, ఎస్సై జనార్దన తదితరులున్నారు.